# రాసేవారు లేఖ...ఇక రిజస్టర్ పోస్టు సేవలు నిలిపివేత!

కోట,ఆగస్టు 31 ప్రభాతవార్త: సార్ పోస్ట్.. మేడమ్ పోస్ట్.. పల్లెలు, పట్టణాల్లో ఉత్తరాలు మోసుకొచ్చే వారధి పోస్టు మాన్ సైకిల్‌పై వచ్చి బెల్లు మోగిస్తూ చేతిలో ఉత్తరాన్ని పెడితే చదవాలనే ఆతృత ఉండేది. సైన్యంలో పహరా కాస్తున్న జవాను తల్లిదండ్రులు, భార్యకు లేఖ ద్వారా ఇచ్చిన సందేశం.. నిరుద్యోగికి ప్రభుత్వం ఉద్యోగం వచ్చిందన్న కాల్ లెటర్.. మనసులో మాటను చెప్పలేక కవితల రాసిన ప్రేమ భావం..సెలవులుకు పిల్లలతో కలిసి ఇంటికి రమ్మని పిలుస్తూ కూతురు ,అల్లుడికి అందించే ఆహ్వానం.. క్యాంటిన్ ఖర్చులు,పుస్తకాలు డబ్బులు పంపమని నాన్నగారికి విన్నపం..ఇలా సందర్భం ఏదైనా అన్ని రకాల భావాలను అందించే లేఖ ప్రస్తుతం రాసేవారు కరవయ్యారు. మారుతున్న కాలంతో పాటు ఇక పై రిజిస్టర్ పోస్టు సైతం కనుమరుగు కానుంది.




**రిజస్టర్ పోస్టులు కనుమరుగు !**

1854 సంవత్సరం బ్రిటిష్ కాలంలో మన దేశంలోకి ప్రవేశ పెట్టబడిన రిజిస్టర్ పోస్టు సేవలు కనుమరుగు కానున్నాయి. దేశ వ్యాప్తంగా సెప్టెంబరు 1 నుంచి రిజిస్టర్ పోస్ట్ సేవలు నిలిపివేయనున్నట్లు ఆశాఖ అధికారులు వెల్లడించారు. రెండు దశాబ్దాల నుంచి ఇంటర్నెట, డిజిటల్ కమ్యునికేషన్ వల్ల సాధారణ రిజిస్టర్ పోస్టులు, పోస్టు బాక్సులు ఉపయోగం గణనీయంగా తగ్గింది. ఇక పై ఈసేవను స్పీడ్ వేగాన్ని ప్రస్తుతం విలీనం చేయడం ద్వారా తపాలా శాఖ ట్రాకింగ్‌లో మరింత కచ్చితత్వాన్ని డెలివరీ వేగాన్ని ప్రస్తుతం మార్కెట్లో ఉన్న కొరియర్ వ్యవస్థతో పోటీ పడటంతో పాటు నాణ్యమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అ శాఖ అధికారులు తెలిపారు.




## అంతర్‌రాష్ట్ర...

# ఇరానీ ముఠా దొంగలు అరెస్టు

**- రూ.23 లక్షల విలువైన బంగారు అభరణాలు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం - ఎస్పీ మణికంఠ**




ఇరానీ దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ

చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త: ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ వారు వాకింగ్ చేస్తున్న సమయంలో ద్విచక్ర వాహనంలో తిరుగుతూ వున్నట్లుండి వారి వద్దకు వచ్చి మెడలోని బంగారు చైన్లను లాక్కొని వెళ్ళే అంతర్‌రాష్ట్ర ఇరానీ ముఠా దొంగలను చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో ఆదివారం ఎస్పీ మణికంఠ చందోలు విలేకరుల సమావేశం నిర్వహించి అంతర్‌రాష్ట్ర ఇరానీ ముఠా దొంగతనాల వివరాలను వెల్లడించారు. ఈ చేన్ స్నాచింగ్‌లకు పాల్పడిన తమిళనాడు రాష్ట్రం మేటుపాళ్యం సిటీ పెర్నాయిపాళ్యంకు చెందిన అంసాయూసన్ అలియాస్ అంసా హుస్సేన్(26), తమిళనాడు రాష్ట్రం దిండికల్ జిల్లా పళని తాలుకా మరుదుకోళం గ్రామంకు చెందిన మహ్మద్ పితా అలియాస్ పితా అలియాస్ మహ్మద్ అంజాద్(25)లను అరెస్టు చేసి వారి నుండి 20 లక్షల రూపాయలు విలువ చేసే 192 గ్రాముల బంగారు అభరణాలు, 3 లక్షల రూపాయలు విలువ చేసే రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు వివరించారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు చైన్ స్నాచింగ్ కేసులు నమోదు కావడంతో డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, చిత్తూరు క్రైం పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు, గంగవరం ఇన్స్‌పెక్టర్ టి.ప్రసాద్, వి.కోట ఇన్స్‌పెక్టర్ టి.సోమశేఖర్‌లు వారి సిబ్బందితో కలిసి పలు బృందాలుగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు రాష్ట్రంలోని పలు ప్రదేశాల్లో ముమ్మరంగా దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. వీరి దర్యాప్తులో ఈ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడింది తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇరానీ ముఠా దొంగలేనని నిర్ధారణ అయ్యిందన్నారు. ఈ క్రమంలో ఇరానీ ముఠాకు చెందిన ఇద్దరు దొంగలు ఆదివారం తెల్లవారుజాము చిత్తూరులోని చామంతిపురం రిలయన్స్ మార్ట్‌కు సమీపంలో వున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌తోపాటు క్రైం పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావులు సిబ్బందిలో రంగంలోకి దిగి ఇద్దరు ఇరానీ ముఠా దొంగలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరి నుండి పోలీసులు వివిధ ప్రాంతాల్లో దొంగలించబడిన 20 లక్షల రూపాయలు విలువ చేసే 192 గ్రాముల బంగారు అభరణాలు, దొంగతనాలకు ఉపయోగించే 3 లక్షల రూపాయలు విలువ చేసే రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన ఇద్దరు ఇరానీ ముఠా దొంగలు అంసాయూసన్ అలియాస్ అంసా హుస్సేన్(26), మహ్మద్ పితా అలియాస్ పితా అలియాస్ మహ్మద్ అంజాద్(25)లపై చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో 4 కేసులు, చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్, పుంగనూరు, వి.కోట, మదనపల్లి వన్‌టౌన్ పోలీసు స్టేషన్లలలో ఒకొక్క కేసు నమోదై వున్నాయన్నారు. ఇరానీ ముఠా దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, చిత్తూరు క్రైం పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావులను ఎస్పీ మణికంఠ చందోలు అభినందించి ప్రసంశాపత్రాలను అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పెద్ద శేషవాహనంపై గణనాధుని రాజసం

కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి సిద్ధి బుద్ధి సమేత వరసిద్దుడు బంగారు పెద్దశేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. ఉదయం చిన్న శేషవాహనసేవను నిర్వహించగా రాత్రి స్వామివారికి బంగారు పెద్దశేషవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడప గుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు రాత్రి దేదీప్యమానంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను అలంకారమండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధరకాల పుష్పాలతో మిరమిట్లు గొలిపేరీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై వుంచి రాష్ట్రంలోని ప్రఖ్యాత కళాకారులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా గ్రామస్థులు, భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులు తీర్చకున్నారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ చైర్మన్ ఈశ్వర్‌బాబు,ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు,చిట్టిబాబు ఉత్సవ ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.





## పవిత్ర తుంబురుతీర్థం...
# రోజువారీ అనుమతిలెప్పుడో!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**

శేషాచలంకొండల్లోని తిరుమల పుణ్యక్షేత్రంలో మూడున్నరకోట్ల పుణ్యతీర్థాల్లో తుంబురుతీర్థం ఒకటి. ఈ తీర్థంలో నిర్ధేశ నిర్ణీత సమయంలో తప్ప మిగిలిన 360 సాధారణ రోజుల్లో భక్తుల అనుమతి ఉండదు. ఈ పుణ్యతీర్థం తిరుమల రిజర్వుఫారెస్ట్ పరిధిలో ఉండటంతో సాధారణ రోజుల్లో భక్తులను అనుమతించడంలేదు. ప్రకృతి సిద్ధంగా వెలసిన తీర్థాలలో ఏడుతీర్థాలు అత్యంత పవిత్రమైనవిగా ధర్మ,జ్ఞాన, భక్తి,వైరాగ్య ముక్తి ప్రదాయాన్ని కలిగిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రీవారిపుష్కరిణి, రామకృష్ణతీర్థం, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, తుంబురుతీర్థం,పాండవతీర్థం ఈ పుణ్యతీర్థాల్లో ఏడాదికోసారి మాత్రమే కొన్ని పుణ్యఘడియలు ప్రవేశిస్తాయి. ఈ సమయాల్లో ఆయా తీర్థాల్లో ముక్కోటి ఉత్సవాలు నిర్వహించి, భక్తులు స్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తారు. తుంబురుతీర్థంలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగి ముక్తికలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇందుకు భిన్నంగా ఇటీవల తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ బృందం తుంబురుతీర్థం సందర్శించింది. ఈ తీర్థంలో ఉన్న సదుపాయాలు, సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించి పుణ్యస్నానాలాచరించేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలో ఆరా తీశారు. తుంబురుతీర్థ ముక్కోటి మార్చి,ఏప్రిల్ నెలల్లో పాల్గుణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి రోజుల్లోమాత్రమే అనుమతించడం వల్ల చాలామంది భక్తులు తుంబుతీర్థంను సందర్శించలేకపోతున్నారని తెలుసుకున్నారు. ఆ రెండుప్రత్యేక రోజుల్లో సుమారుగా 25వేల మంది వరకు భక్తులు ఈ తీర్థంలో పవిత్ర స్నానాలాచరిస్తారు. రిజర్వుఫారెస్ట్‌లో ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తుంది. నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ,తాగునీరు, వైద్యశిబిరాలు వంటివి సౌకర్యాలు కల్పిస్తారు. తీర్థానికి చేరుకునేందుకు సులభంగా అవసరమైన నిచ్చెనలు,తాగునీటి కొళాయిలు ఏర్పాటుచేస్తారు. దీర్ఘకాలిక వ్యాధులైన ఆస్తమా, స్థూలకాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించరు. పాపవినాశనం జలాశయాంలో ప్రతిరోజూ భక్తులు స్నానమాచరించినట్లే తుంబురుతీర్థంకు అనుమతించే విషయంపై టిటిడి అధికారులు, అటవీశాఖ సానుకూలంగా ఆలోచన చేస్తే మంచిదని భక్తులనుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రశాంతంగా సాగర్‌లో విగ్రహాల నిమజ్జనాలు



తిరుపతి,ఆగస్టు 31 ప్రభాతవార్త: ఐదు రోజుల పాటు తిరుపతి నగరంలో వివిధ రకాలుగా పూజలందు కున్న వినాయకుని విగ్రహాలను ఆదివారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు నిమజ్జనాలకు ఆయా మండపాల నిర్వాహకులు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగర్‌కు తరలించారు. మంగళం మార్గంలోని వినాయకసాగర్‌లో దాదాపు 500వరకు విగ్రహాలు ప్రశాంతంగా నిమజ్జనం చేశారు. తిరుపతిలోని వరసిద్ది వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, నగరపాలక కమిషనర్ మౌర్య, అదనపు ఎస్పీ రవిమనోహరచారి, వెంకట్రావు, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ రామకిశోర్ ,సభ్యులు గోపీనాధరెడ్డి, భాస్కర్ నాయుడు, నవీన్ కుమార్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, కొండే చెంగారెడ్డి, సురేశ్‌స్వామి, చంగల్‌రాయలు తమ సిబ్బందితో విగ్రహాలను అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జనం చేయించేలా చూశారు. వినాయక కమిటీ సభ్యులు ఉదయం నుండి సాగర్‌కెళ్ళే మార్గాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి పలు సూచనలు చేస్తూ ముఖ్య కూడళ్ళ నుండి ప్రశాంత నిమజ్జనానికి సహకరించారు. ఆయా విగ్రహాల మండపాల కమిటీలకు నిర్వాహకులకు ముందుగానే సూచించిన రూట్‌మ్యాప్,సమయం మేరకు విగ్రహాలను నిమజ్జనానికి భక్తిశ్రద్ధలతో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో తరలించారు. యువత నృత్యాలు చేస్తూ డ్రమ్స్‌వాయిస్తూ జై బోలో గణేశ్‌మహారాజ్ కీ జై ..బై గణేశ్ అంటూ క్రమపద్దతిలో నిమజ్జనం చేశారు.

## చేతబడి చేశారని అనుమానంతో హత్య : సిఐ

వెంకటగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త: మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన ఆటుపాకు శివయ్య చేతబడులు చేస్తున్నారన్న అనుమానంతో ఇదే గ్రామానికి చెందిన మూలం అంటే ముని జానకిరామ్, పోలూరు సాయికుమార్ హత్య చేశారని సిఐ ఏవి రమణ తెలిపారు. వెంకటగిరి పట్టణం సర్కిల్ కార్యాలయంలో సిఐ విలేకరుల సమావేశం నిర్వహించారు. జానకిరామ్ తండ్రి మృతి చెందడంతో చేతబడి చేసినందు వల్ల చనిపోయినట్లు అనుమానం పెంచుకున్నారు. మరో ఇద్దరు కూడా గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందడంతో చేతబడి వల్లే చనిపోయినట్లు భావించారు. మృతులు శివయ్య జానకి రాముని కూడా చేతబడి చేసి చంపుతానని గ్రామంలో చెబుతున్నట్లు జానకిరామ్ దృష్టికి తీసుకువచ్చారు. ఎలా అయినా శివయ్యని చంపాలని వారు నిర్ణయించుకున్నారు. గత నెల 27వ తేదీ శివయ్య వెంకటగిరి పట్టణం ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న ఫోటో స్టూడియోలో ఉండగా నిందితులు ముని జానకిరామ్, సాయి కుమారులు మందు తాగుదామని రైల్వే స్టేషన్ వద్దకు తీసుకువెళ్లారు. రైల్వే స్టేషన్ పక్కన ఉన్న చెట్ల మధ్యలో ముగ్గురు మద్యం సేవించారు. మొదట పరదేశి తలపై కొట్టారు. తన వెంట తెచ్చుకున్న ఇనుపరాడు తీసుకోడా కొట్టి హత మార్చారు. ఇంకా చావలేదని మద్యం బాటిల్ పగలగొట్టి పీక మీద పొడిచి చంపారు. 28వ తేదీ శవాన్ని అందరూ చూస్తారని చెట్ల మధ్యలోకి తీసుకెళ్లి పడవేసినట్లు సిఐ తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం మెజిస్ట్రేట్ వద్ద ఆధారపరిచినట్లు చెప్పారు. ఎస్సై ఏడుకొండలు సిబ్బంది నిందితులను పట్టుకునే విషయంలో సహకరించినట్లు చెప్పారు.

## పిచ్చి మొక్కలతో...
# పూడిపోయిన పంట కాలువలు

**-ధ్వంసమైన కలుజులు -ఏడేళ్ళుగా కాణి వెచ్చించని ఇరిగేషన్**

**శ్రీకాళహస్తి వ్యవసాయక ప్రధాన ప్రాంతం, ఈ ప్రాంతాల్లో నాడు పరిపాలించిన రాజులు చెరువులను తవ్వించారు. సుమారు 450 సంవత్సరాల తరువాత 1999లో జన్మభూమి కార్యక్రమాల్లో చెరువులను ఆధునీకరించారు. తరువాత పట్టించుకోక పోగా, గత ఏడేళ్ళుగా చెరువుల మరమ్మత్తులకు కానీ కాలువల బాగుకు సంబంధించి పట్టించుకునే దిక్కులేదు. ఇక పంట కాలువలు పరిస్థితి చెప్పక్కర్లేదు, రోజు రోజుకు కాలువలు ఆక్రమణలకు గురౌతుండగా, చెరువుల కలుజులు ధ్వంసం అయ్యాయి. కూటమి వచ్చిన తరువాత ప్రతిపాదనలకు ఆదేశించారు కాని, నిధుల కోసం నిరీక్షిస్తున్నారు.**





నక్కల కాలువలో మొలచిన పిచ్చి మొక్కలు - ముచ్చివోలు చెరువు కలుజు ధ్వంసం అయిన దృశ్యం

**నక్కల కాలువ పరిస్థితిని మరిచిపోయిన ఇరిగేషన్:**

తొండమనాడు, చల్లపాలెం, అమ్మపాలెం, చెర్లోపల్లి వ్యవసాయ పొలాలు, ఇక ఊరందూరు చెరువు నిండితే మిగిలిన నీరు 'నక్కల కాలువ ద్వారా' శ్రీకాళహస్తికి సమీపంలోని స్వర్ణముఖి నదిలో చేరుతుంది.అయితే ఈ కాలువ పూర్తిగా పిచ్చిమొక్కలు నిండాయి.మారుతున్న కాలానుగుణంగా కాలువలు ఆక్రమణలకు గురౌతున్నాయి. ఇరిగేషన్ శాఖ అనుమతించటం లేదు.కానీ ఎవ్వరూ అనుమతుల కోసం ఎదురు చూడటం లేదు. ఎవరికి బలం ఉంటే వారు కాలువలో ఆక్రమించుకుంటున్నారు. కాగా గత ప్రభుత్వం స్పందించకపోగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో రూ.4లక్షలు మంజూరు చేసినట్లు సమాచారం.

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 31 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఇరిగేషన్ డివిజన్‌లో సుమారు 30వేల ఎకరాల్లో వ్యవసాయం సాగుతుంది. స్వర్ణముఖి నది ద్వారా గోలుసు చెరువులకు పంట నీటి కాలువలు ఏర్పాటు చేయబడి ఉంది. ముఖ్యంగా శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు చెరువు నుంచి ఏడు చెరువులకు సాగునీరు సరఫరా అవుతుంది.అయితే ఈ కాలువల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.వర్షాలు కురిసినపుడు పంట పొలాల్లోని నీరు జారి కాలువల ద్వారా నదిలో చేరుతుంది. నేడు ఆ పరిస్థితి లేదు, దాంతో వర్షం కురిస్తే ఎటు చూసినా నీరే. గత కొన్ని సంవత్సరాలుగా ఇరిగేషన్ పై వైకాపా ప్రభుత్వం పైసా విదిలించలేదు. దాంతో పంట కాలువలు పిచ్చిమొక్కలు, ముళ్ళ కంప చెట్లతో నిండాయి.

**ముచ్చివోలు చెరువ కలుజు ధ్వంసం:**

శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు చెరువు అతి పెద్ద చెరువు.సుమారు 1200 ఎకరాల ఆయకట్టు కల్గి ఉంది. ఈ చెరువు కలుజును రాజులు చెరువులు నిర్మించినపుడు నిర్మించారు. తారువాత పట్టించుకునే దిక్కులేదు.దాంతో కలుజు శిధిలమైంది.ఈ చెరువును సమ్మర్‌స్టోరేజ్ చేసి ఎస్ ఎస్ కాలువ నీటితో నింపి ఉండవచ్చు.కానీ నాటి రాజకీయ కారణాలతో అవకాశం కల్పించలేదు. ఈ చెరువు కింద రైతులు ఒరెండు పంటలు పండిస్తున్నారు. దీని బాగోగులు ఇరిగేషన్ అదికారులు పట్టించుకోవాల్సి ఉంది. ఆర కోర నిధులు కూటమి ఏర్పడిన 15 నెలలో వస్తుంటే వాటిని చిన్న మరమ్మతులకు ఉపయోగిస్తున్నారు.దాంతో పెద్ద చెరువుల మరమ్మతులు ప్రశ్నార్థకంగా మారింది.

## విజ్ఞానాన్ని పెంపొందించుటకు గ్రంథాలయాలు: డైరెక్టర్

శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త: విద్యార్థులలో నిగూఢంగా ఉన్న నైపుణ్యాలను పెంపొందించుటకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడుతుందని



గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తిలోని శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేసారు.యువత ప్రతి ఆదివారం గ్రంథాలయాన్ని సందర్శించాలని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాల ద్వారా ఎంతో మంది ఉన్నత శిఖరాలను అవరోధించారని వివరించారు. ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌విఆర్‌ఎస్‌ఎస్ శర్మ ఉన్నారు. గ్రంథాలయంలోని పాఠకులతో మాట్లాడుతూ ఇక్కడ అందిస్తున్న సేవలను గురించి వాకబు చేసారు. అలాగే గ్రంథాలయంలో సదుపాయాలు, ఇంకా ఏమి కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయాధికారి లావణ్య ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవంలో విజేతలకు బహుమతులు అందించారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో...
# గందరగోళం

**-కార్డుల కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్న లబ్ధిదారులు -పాత కార్డు చూపించినా రేషన్ ఇస్తారని చెబుతున్న అధికారులు**

రేణిగుంట ఆగస్టు 31 ప్రభాతవార్త: రేణిగుంట మేజర్ పంచాయతీలోని రేషన్ కార్డు లబ్ధిదారుల పరిస్థితి తీవ్ర గందరగోళం గజిబిజిగా మారింది. ఎక్కడ ఎవరికి ఏ రేషన్ షాపులో డిజిటల్ కార్డులు ఉన్నాయో అర్థం కాక అయోమయ పరిస్థితిలో ఉన్నారు. 2014..19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలన నందు లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు ఉండేవి. రేషన్ షాపులు ఆ వీధి నందు లేకపోతే వార్డు నందు దగ్గరగా ఉండేవి. 2019..24 మధ్య వైసిపి పాలనలో తెల్ల రేషన్ కార్డులను తొలగించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో రేషన్ కార్డులను మార్పు చేశారు. అదే క్రమంలో ఒక వీధిలో ఉంటే లబ్ధిదారులకు రేషన్ సరుకులు ఇవ్వాల్సిన రేషన్ షాపులు దాదాపు రెండు నుండి రెండున్నర కిలోమీటర్లు దూరం పెరిగిపోయాయి. అప్పట్లో వాలంటీర్లు రేషన్ సరుకులు ఇంటి వద్దకే తెచ్చిస్తారనే విస్తృత ప్రచారాలు జరిగాయి. ఆ ప్రచారం అలా ఉంచితే స్టోర్ సరుకులు పంపిణీ చేయడానికి సంచార వాహనాలు వచ్చాయి. ఈ వాహనాలు వీధుల్లో తిరుగుతూ లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందజేసేవారు. దీంతో లబ్ధిదారులు స్టోర్ ఎక్కడున్నా పర్వాలేదు సరుకులు ఇంటి దగ్గరలో ఇస్తున్నారని తృప్తిపడ్డారు. 2024 లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సంచార వాహనాల వ్యవస్థకు ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టింది. లబ్ధిదారులు కార్డు చూపించి ఏ రేషన్ షాప్ వద్దైన సరుకులు తీసుకోవచ్చని తెలపడంతో లబ్ధిదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విధానాన్ని కచ్చితంగా అధికారులు అమలుపరిచారు. ఒకరిద్దరు డీలర్లు మీ కార్డు మా




రేషన్ షాప్ పరిధిలోకి రాదంటూ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టిన సంఘటనలు లేకపోలేదు. అందువల్ల ఎంతో మంది లబ్ధిదారులు సరుకులు తీసుకోలేక ఇబ్బంది పడ్డారు. కొంతమంది డీలర్ మహానుభావులు ఆ స్టోర్ వాళ్ళకి ఇచ్చాం, ఈ స్టోర్ వాళ్ళకి ఇచ్చాం అని చెప్పి సరుకులు అయిపోయాయంటూ బియ్యం బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారన్న విమర్శలు ఎక్కువగా వినిపించాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో క్యూఆర్ కోడ్‌తో రాజకీయ నేతల ఫోటోలు లేకుండా కేంద్ర ప్రభుత్వం రాజముద్ర మూడు సింహాలు, రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని ప్రింట్ చేసి డిజిటల్ స్మార్ట్ కార్డులను అమల్లోకి తెచ్చింది. మొదటి నాలుగైదు రోజులు అటు రెవెన్యూ యంత్రాంగం, ఇటు రాజకీయ నాయకులు హడావిడిగా హంగామా చేస్తూ ఇంటింటికి తిరిగి కార్డులను అందజేశారు. ఫోటోలు తీయించుకుని పత్రికల్లో ప్రసారమాధ్యమాల్లో విపరీతంగా ప్రచారం చేయించుకున్నారు. ఆ తర్వాత కార్డుల పంపిణీ పడకేసింది. డీలర్ వద్దకు వెళ్లి కార్డులు తీసుకోవాలని అధికారులు చెప్తున్నారు. లబ్ధిదారులు ఏ డీలర్ వద్దకు వెళ్లాలో అర్థంకాక అన్ని రేషన్ షాపులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఒకటి రెండు షాపుల మినహా మిగిలిన షాపులు ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడు మూస్తారో లబ్ధిదారులకు అర్థం కాక షాపులో చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు. మరలా పరిస్థితి షరా మామూలు అయ్యింది... లబ్ధిదారులు ఒక వీధిలో ఉంటే దగ్గర్లో ఉన్న రేషన్ షాపులను కేటాయించడానికి బదులు ఎక్కడెక్కడో షాపులను కేటాయించారు. రెవిన్యూ అధికారులు తక్షణం స్పందించి డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి కార్డులు పంపిణీ పూర్తి అయ్యే వరకు షాపులు సమయానుకూలంగా తెరచి లబ్ధిదారులకు కార్డులు ఇవ్వాలని ఆదేశించాల్సిందిగా లబ్ధిదారులు కోరుతున్నారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు అడ్రస్ కు లేదా రేషన్ కార్డు పై ఉన్న అడ్రస్ కు దగ్గరగా ఉన్న రేషన్ షాపులకు లబ్ధిదారుల కార్డులను మార్పు చేయాల్సిన ఆవశ్యకత అధికారులపై ఉంది. లేని పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజల కోసం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ స్మార్ట్ కార్డుల ప్రక్రియ అభాసుపాలు కాక తప్పదని విజ్ఞులు అంటున్నారు. వేచి చూడాలి అధికారులు ఎలా స్పందిస్తారో..!

## కాణిపాకంలో నేడు (సోమవారం)

ఉదయం : అభిషేకం మరియు చిలకవాహనం సేవ

ఉభయదారులు: కాణిపాకం ఆర్యవైశ్యులు. , రాత్రి : వృషభవాహనసేవ

***కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:*** ఉభయదారులు : కాణిపాకం, సంతపల్లె, మారేడుపల్లె, ముదిగోళం, చిత్తూరు శాలివాహన వంశస్థులు. సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు వై.జయలక్ష్మీ,పెనుమూరు, 11 గంటల నుండి 12 గంటల వరకు బి.మునిరత్నంరెడ్డి తాటిమాకులపల్లె, 12 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్.మైథిలీ తిరుపతి, 1 గంటల నుండి 2 గంటల వరకు రామకృష్ణ ప్రసాద్, కర్నూలు వారిచే భక్తి రంజని,2 గంటల నుండి 3 గంటల వరకు లక్ష్మీశాంతి, కాకినాడవారిచే కూచిపూడి, 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్.సుమతి భాగవతారిణిచే హరికథ, సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఎన్,కావ్యసింగ్, శ్రీకాళహస్తి, 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు జాతీయ సాంస్కృతిక పరిశోదన మరియు శిక్షణ సంస్థ దక్షిణ ప్రాంతం కేంద్రం, 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు టి.సాయికృష్ణ, సత్యకృష్ణ, కూచిపూడి, 8గంటల న ఉండి 9 గంటల వరకు తలారి రోజశ్రీ వారిచే కూడిపూడి, భరతనాట్యం, 9 గంటల నుండి 11 గంటల వరకు జి.శీనయ్య, శ్రీకళానాట్యమండలి, నెల్లూరు, 11 గంటల నుండి అర్ధరాత్రి 1 గంటల వరకు సుందరరామయ్య పరమేశ్వరి నాట్యమండలి వారిచే పౌరాణిక నాటకము, గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి భజనలు, కోలాటాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు.

## కాణిపాకం ఆలయానికి గొడుగులు వితరణ

**కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



కాణిపాకం స్వామివారి బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన శేషవాహనసేవ సందర్భంగా దాతలు గొడుగులను ఆలయానికి విరాళంగా అందజేశారు.ఈమేరకు చిత్తూరు కొంగారెడ్డిపల్లె చెందిన కుమారస్వామినాయుడు అనే భక్తుడు స్వామివారికి ఆరు గొడుగులకు అందజేశారు. వీటిని ఆలయ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

## మిధున్‌రెడ్డి త్వరలో బైయిల్ రావాలి

**కల్లూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



మల్లిరెడ్డి గారి పల్లిలో గణపతి పండుగ సందర్భం గా యువతీయు వకులు విశేషంగా పూజలు నిర్వహించారు. గ్రామం మొత్తం ఏకమై శ్రీ వినాయకుని పూజలు నిర్వహించి, తమ గ్రామానికి, ప్రజలకు సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. ముఖ్యంగా మా ప్రియ నాయకుడు మిధున్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరై శుభవార్త అందాలని ఈ పూజల్లో భక్తి శ్రద్ధలతో మొక్కుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రధాన అభ్యర్థులుగా తిమ్మాపురం రామ్మూర్తి రెడ్డి, తిమ్మాపురం నవీన్ రెడ్డి, ఎన్. ప్రదీప్, రోహిత్, మణి, ఎన్. చంద్ర, కె. సుబ్రహ్మణియన్(బుజ్జన్న), నాగరాజు, కె. రవేంద్ర పాల్గొని పల్లెటూరి ప్రజలతో కలిసి గణనీయంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేశారు.

## వినాయక బొమ్మల నిమజ్జనం



**రామచంద్రాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

భక్తుల కోలాహలం నడుమ నిమజ్జనానికి గణనాథులు రాయలచెరువుకు తరలిస్తున్నారు. ఆదివారం ఐదు రోజులు పూజలందుకున్న వినాయక విగ్రహాలును యువత గ్రామ వీధుల్లో బాణసంచా పేల్చుతూ ఊరేగింపుగా రాయలచెరువుకు తరలించారు. ఈ క్రమంలోనే యువత ఉర్రూతలూగుతూ రాయల్ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన ఉత్సవానికి ఆర్.సిపురం పోలీసులు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



కలెక్టరేట్‌లో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని ఫిర్యాదుదారులు, అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మీ కోసం వెబ్‌సైట్ నందు కూడా నమోదు ,నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్‌ను సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రానికి జగన్ గ్రహణం వీడింది

### – రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్రానికి ఏడాది క్రితం వరకు పట్టిన జగన్ గ్రహణం వీడిందని రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆయన మంత్రి వర్గ సహచరులు, ప్రజా ప్రతినిధులు అరాచక విధానాలు, బెదిరింపులు, జెటాక్స్ వసూలు, కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా పోయాయని విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారిని సైతం తరిమివేశారన్నారు. ఎపి బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్; తెలుగుదేశం నాయకులు మేషక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

**రామకుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



మండలం లోని ప్రభుత్వ చౌక దుకాణాల వద్ద ఆదివారం స్థానిక నేతలు ప్రజలకు నూతన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. కార్యమ్రంలో నేతలు ఆంజనేయరెడ్డి, సీతాపతి, రామూర్తి, గుర్రప్ప, గంట్లప్పగౌడు, రామకృష్ణప్ప, సలాంసాబ్, నియాజ్, సుబ్రి, ఆదిల్, మంజునాథ్, బాబు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



**గుడిపాల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాపసముద్రం పంచాయతీ అడవిచేను గ్రామంలో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగా స్వామి వారిని ప్రతిష్టించినప్పటి నుండి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆదివారం నిమజ్జనం పురస్కరించుకుని వినాయక విగ్రహం ప్రతిష్టించిన ప్రదేశంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందడుగు: ఎంపీ

**చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందడుగు వేస్తున్నానని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు లక్ష్మీనగర్‌లోని ఎంపీ కార్యాలయం లో ఆదివారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ కార్యాలయానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి వారి సమస్యలను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఏకరువుపెట్టారు. ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారి సమస్యలను ఓపికతో ఆలకించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపారు.

## 3న మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా నియమితులైన ఝాన్సీ బుధవారం మార్కెట్ కమిటీ ఆవరణలో పదవి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించనున్నారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీపరిధిలో రైతులు భారీ సంఖ్యలో తన పదవి ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని ఆమె కోరారు.

## తాళం వేసిన ఇళ్ళను టార్గెట్

### – బంగారు అభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్న ఎన్ఆర్ పేట పోలీసులు



***చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:*** తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని బంగారు నగలు, నగదును దొంగతనం చేసే జి.ప్రశాంత్(26)ను ఎన్ఆర్ పేట పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రశాంత్ నుండి ఎన్ఆర్ పేట పోలీసులు 10.77 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు నగలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీసు గెస్టహౌస్‌లో ఆదివారం ఎస్పీ మణికంఠ చందోలు ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. చిత్తూరు రూరల్ మండలం బంగారెడ్డిపల్లి హరిజనవాడకు చెందిన మునిరాజ ఇంట్లో ఆగస్టు 21వ తేదీ దొంగతనం జరిగిందన్నారు. మునిరాజతో పాటు అతని భార్య శ్యామల ఇంటికి తాళం వేసి కూలి పనులకు వెళ్ళిన సమయంలో జి.ప్రశాంత్ ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి 65 గ్రాముల బంగారం, 42 వేల నగదును దొంగలించుకెళ్ళారు. సాయంత్రం 6 గంటలకు ఇంటికి వచ్చిన మునిరాజ, శ్యామలకు ఇంటి తాళాలు పగులగొట్టి వుండటంతో ఆందోళన చెంది లోపలికి వెళ్ళి చూడగా తన ఇంట్లో వున్న బంగారు అభరణాలు, నగదు దొంగతనంకు గురైందని నిర్ధారించుకుని ఎన్ఆర్ పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగపద్మజ వద్దకు వెళ్ళి ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు. చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు ఆధ్వర్యంలో బిఎన్ఆర్ పేట ఎస్ఐ నాగసౌజన్య, చిత్తూరు తాలుకా ఎస్ఐ మల్లికార్జునలు వారి సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత ఆధారంగా నిందితుడు ప్రశాంత్‌ను ఆదివారం ఎన్ఆర్‌పేట మార్కెట్ కమిటీ చెక్‌పోస్టు వద్ద పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ప్రశాంత్‌ను అరెస్టు చేసిన బిఎన్ఆర్‌పేట ఎస్ఐ నాగసౌజన్య, తాలుకా స్టేషన్ ఎస్ఐ మల్లికార్జునలను ఎస్పీ మణికంఠ చందోలు అభినందించారు.

## రేపటి నుండి ఎంపికైన అభ్యర్థులకు వైద్య పరీక్షలు



**చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం నుండి ఈ నెల 7వ తేదీ వరకు చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు వారికి నిర్దేశించిన తేదీల్లో ఉదయం 6 గంటలకు చిత్తూరు పాత జిల్లా పోలీసు కార్యాలయం(వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రక్కన) హాజరు కావాలని తెలిపారు. వైద్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ వెంట హాల్‌టిక్కెట్లు, ఆధార్‌కార్డు, రెండు కల్ పాస్‌పోర్ట్ ఫోటోలు తీసుకురావాలన్నారు.

మంగళవారం: మహిళా అభ్యర్థులు(సివిల్): నెం.4002466 నుండి 4152206 వరకు 38 మంది

3వ తేదీ: మహిళా అభ్యర్థులు(సివిల్): నెం.4155558 నుండి 4481787 వరకు 40 మంది

4వ తేదీ: పురుషఅభ్యర్థులు(సివిల్,ఎపిఎస్పీ): నెం.4004185 నుండి 4093554 వరకు 50 మంది

5వ తేదీ: పురుషఅభ్యర్థులు(సివిల్,ఎపిఎస్పీ): నెం.4094065 నుండి 4174863 వరకు 50 మంది

6వ తేదీ: పురుష అభ్యర్థులు(సివిల్,ఎపిఎస్పీ): నెం.4179694 నుండి 4252641 వరకు 50 మంది

7వ తేదీ: పురుషఅభ్యర్థులు(సివిల్,ఎపిఎస్పీ): నెం.4254681 నుండి 4504895 వరకు 69 మంది

## అనుమతి లేకుండా డాన్స్ ప్రోగ్రాం నిర్వహించిన వారిపై కేసు నమోదు

**పలమనేరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వినాయక చవితి పురస్కరించుకుని వినాయక మండపాల వద్ద పోలీసుల అనుమతి లేకుండా డాన్స్ ప్రోగ్రాం నిర్వహించిన వారిపై కేసు నమోదు చేసినట్లు పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ తెలిపారు. పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టి.ఒడ్డూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పోలీసుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్వాహకులు డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారన్నారు. దీనిపై వినాయక మండపం ఆర్గనైజర్ చరణ్‌తో పాటు మరికొంతమందిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అశ్లీల నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ దేగల ప్రభాకర్ హెచ్చరించారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

**యాదమరి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** యాదమరి మండలం నూరేనగర్ గ్రామంలో ఆదివారం విద్యుత్‌షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందింది. నూరేనగర్ గ్రామంలోని ఎస్.కలంధర్, ఎస్.ఆరిఫ్పా భార్యభర్తలు. ఆదివారం ఇంట్లో పనులు చేసుకుంటున్న భార్య ఎస్.ఆరిఫ్పా నీటి మోటర్ స్విచ్ ఆన్ చేసే సమయంలో ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. విద్యుత్‌షాక్‌తో ఆమె కింద పడిపోవడంతో కుటుంబసభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్ళేలోపు ఆమెమృతి చెందింది. ఈ మేరకు యాదమరి ఎస్ఐ ఈశ్వరయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గణనాధునికి కస్సాపురం దేవస్థానం తరపున పట్టువస్త్రసాల సమర్పణ

**కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



కాణిపాకం దేవస్థానంలో జరుగు తున్న స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదివారం కస్సాపురం నెట్టికంఠ ఆంజనేయ స్వామివారి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పిం చారు. బ్రహ్మోత్సవాల సందర్భం గా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు నెట్టకంఠ ఆంజనేయస్వామి దేవస్థానం ఈఓ విజయరాజు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు ఆదివారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, అర్చకులకు స్వామివారి దర్శనానం తరం వేదాశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. కాణిపాకం ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ.కృష్ణారెడ్డి, ధనపాల్,ప్రసాద్, ధనుంజయ, కస్సాపురం ఆలయ ఏఈఓ వెంకటేశ్వరుడు,సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, కస్సాపురం దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## అరగొండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**తవణంపల్లె, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ అరగొండలో ఆదివారం రేషన్ కార్డు దారులుకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈమేరకు గ్రామ పంచాయతీలోని అరగొండ, చారాల చౌకధర దుకాణాల పరిధిలోని కార్డుదారులకు ఆస్మార్ట్ కార్డులను మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జి సునీల్ చౌదరి, అరగొండ సింగిల్ విండో అధ్యక్షుడు రంజిత్‌రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమ ంలో మండల టీడీపీ నాయకులు దిలీప్, శ్రీనివాసులు, ప్రకాష్‌నాయుడు, సురేష్‌నాయుడు, షబ్బీర్‌భాషా, విజకుమార్‌లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీల్లో సైకిల్ బొమ్మ చిత్రించిన ఎమ్మెల్యే

**చిత్తూరురూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



చిత్తూరు పట్టణం, పివికెయన్ కళాశాలలో లెర్న్ ఎక్స్ ఆర్ట్ కార్నివల్– 2025 నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ సైతం విద్యార్థులతో కలసి సైకిల్ బొమ్మ చిత్రించి అందరినీ అబ్బురపరిచారు. ఆదివారం పివికెయన్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు గీస్తున్న చిత్రాలను ఆసక్తిగా తిలకిస్తూ, విద్యార్థుల ఉత్సాహం చూసి తను స్వయంగా పెన్సిల్ పట్టి తమ పార్టీ సింబల్ అయిన సైకిల్ బొమ్మను గీసి నిర్వాహకులకు అందించారు. ఈ మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, ప్రముఖులు సౌమ్యారెడ్డి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**చిత్తూరురూరల్, ఆగస్టు 31ప్రభాతవార్త:**



రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్, సీడప్, డిఆర్డీఏలు సంయుక్తంగా పివికెయన్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో సెప్టెంబరు 2 మంగళవారం నిర్వహిస్తున్న జాబ్ మేళాను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కోరారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ ఎంఎన్‌సిలు పాల్గొంటున్నాయని, కనీస విద్యార్హత 10తరగతి కలిగి డిగ్రీ (పాస్ /ఫెయిల్), 18–35 సంవత్సరాల వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరుకావచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు సిసింద్రి( 8465830771), లోకేష్( 9963561755)లను సంప్రదించాలని కోరారు.

## కరణం విమలకు తెలుగుతేజం జాతీయ పురస్కారం

**చిత్తూరురూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



తెలుగు భాషకు చేస్తున్న సేవకుగాను గిరింపేటకు చెందిన ప్రముఖ రచయిత్రి కరణం విమలకు పల్నాడు జిల్లా, నరసరావుపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక తెలుగు తేజం జాతీయ పురస్కారంను అందజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మెన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారధి, నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు, కవులు, రచయితలు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా దక్షణామూర్తి వినాయక నిమజ్జనం

**చౌడేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



స్థానిక నాయుడు గృహ సముదాయంలో దక్షనా మూర్తి వినాయక నిమజ్జనను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గత 5రోజులుగా పూజలందుకొన్న గణపయ్యకు ఉదయాన్నే వేదపండితులచే విశేషపూజలు జరిగాయి. స్వామివారి లడ్డూకు వేలం పాల నిర్వహించగా జనార్ధన్‌శెట్టి రూ. 19,100లు, రూ. 5లు కాయిన్‌కు రూ. 20,100లు, టెంకాయ ను రూ. 7,100లుగా యువత హెచ్చుగా పాడి దక్కించుకొన్నారు. సిడిపిఎల్ 1 : నిమజ్జనానికి తరలుతున్న దక్షణామూర్తి వినాయకుడు వినాయకస్వామి

## అమ్మవారి సేవలో మదనపల్లి న్యాయమూర్తి

**బోయకొండ(చౌడేపల్లి), ఆగస్టు 31 ప్రభాతవార్త**



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను మదనపల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జయలక్ష్మి దర్శించుకొన్నారు.ఆమెతోపాటు కుటుంబ సభ్యులను ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ అర్చక, అధికార, సిబ్బంది సేవలందించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**పూతలపట్టు, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి పూతలపట్టు తహసిల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 1వ తేది సోమవారం ఉదయంప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు హాజరై ప్రజల నుండి రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలును పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు: కడ పి.డి.

**కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



నియోజకవర్గ స్థాయిలో ప్రతి సోమవారం కుప్పంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను సెప్టెంబర్ 1న అనివార్య కారణాలతో రద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. తదుపరి వచ్చే సోమవారం కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

## ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

**కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



వినాయక చవితి పండగ సందర్భం గా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమ లను ఆదివారం ఘనంగా నిమజ్జనానికి తరలించారు. స్థానిక ప్యాలస్ సర్కిల్‌లో మంజునాథ సేవా సంఘం అధ్వర్యంలో ఏర్పాటుచేసిన రావణబ్రహ్మ వినాయక విగ్రహాన్ని భారీ డ్రమ్‌సెట్ మేళాల మధ్య పురవీధుల్లో ఊరేగించిన అనంతరం నిమజ్జనంకు తరలించారు. కార్యక్రమంలో యువనేత హర్షధర్మతేజ, యువత పాల్గొన్నారు.

## ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన

**రామకుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



బసవతారకం ఇండో – అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి అధ్వర్యంలో రామకుప్పంలో నిర్వహించిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 316మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ముప్పై మందిని రెఫర్ చేశారు. కార్యక్ర మంలో ఆంకాలజిస్ట్ శ్రీరామకృష్ణయ్య, వైద్యులు రవిశంకర్, ప్రభాకర్, స్వర్ణకుమారి, ప్రవల్లిక, రేణుక, కృష్ణప్రసాద్, పిఆర్వో లక్ష్మణ్, నేతలు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, సలాంసాబ్, రామకృష్ణప్ప, వెంకటరమణ, రాజసింహ, టివి రవి,విజయ్‌రెడ్డి, అల్లిశీన, ఆదిల్, మంజునాథ్, సురేష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీ ఇంట సరస్వతీ పుత్రుడు

**-డిఎస్సీలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 8వ ర్యాంకు**
**-దోర్నకంబాలలో మిట్టూరు యాగవేంద్రకు అభినందనల వెల్లువ**



చంద్రగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త: వ్యవసాయ కూలీ ఇంట సరస్వతీ పుత్రుడు జన్మించాడని మిట్టూరు యాగవేంద్ర (39)కు సర్వత్రా అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. చంద్రగిరి మండలం, దోర్నకం బాలకు చెందిన మిట్టూరు రుక్మిణమ్మ మిట్టూరు రాజగోపాల్ రెడ్డి దంపతుల కుమారుడు మిట్టూరు యాగవేంద్ర మొదటి నుండి విద్యలో ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ఉపాధ్యాయులు, అధ్యాపకులచే అభినందనలు అందుకున్నాడు. తండ్రి వ్యవసాయ కూలీ పనులు చేస్తూనే తమ ఇద్దరు కుమార్తెలకు, ఒక కుమారుడికి వివాహం చేశారు. యాగవేంద్ర తన భార్య ఇద్దరు పిల్లలను పోషించుకునేందుకు తిరుపతిలో హోటల్స్ పనిచేసుకుంటూనే 2022లో టెట్ పూర్తి చేశాడు. ప్రస్తుత డిఎస్సీ ఫలితాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 80.90 (81 మార్కులు) మార్కులతో జిల్లాలో 8వ ర్యాంకు సాధించాడు. సహజంగానే నిరుపేద కుటుంబంలో జన్మించడంతో తనకున్న ఆర్థిక ఇబ్బందులు, కష్టనష్టాలను అధిగమించి అగ్రవర్ణంలో జన్మించినప్పటికీ పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేసి, చివరికి అద్భుతమైన ఫలితాన్ని అందిపుచ్చుకున్నాడు. దీంతో వ్యవసాయ కూలీ ఇంట సరస్వతీ పుత్రుడు గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.

## కోలా దంపతులకు శుభాకాంక్షలు

శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తీశ్వరస్వామి మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్, ప్రస్తుత బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్ దంపతులను ఆదివారం ఆయన మిత్రబృందం ఘనంగా సత్కరించింది. ఆయన వివాహ వార్షికోత్సవం సందర్భంగా అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. వారిని సత్కరించారు. కేక్‌లు కట్ చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజలు జరిపారు. ఈ కార్యక్రమాలను చొక్కాని రామమూర్తి, నాగలాపురం గోవర్ధన్, కొండేటి గోపాల్, హరీష్‌రెడ్డి, లింగాబత్తిని గోపాల్, కోనేటి అయ్యప్ప, చందు రాయల్, సిద్దు రాయల్, భరత్‌కుమార్ నాయుడు, కన్నా వెంకటేశ్వర్లు, నాగరాజు, రవిరాయల్, చోటు, బిందురాయల్, నానీ, శివారెడ్డి, కుమార్ తదితరుల సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

## పూతలపట్టులో ఘనంగా గణేష్ నిమజ్జనం

పూతలపట్టు, ఆగస్టు 31 ప్రభాతవార్త :



మండల పరిధిలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు స్వామివారికి ధూపదీప నైవేద్యం సమర్పించి కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం స్వామివారిని పల్లకిపై ఉంచి డబ్బులు మేళ తాళాలు డ్రమ్ములు నడుమ బాణాసంచా కాలుస్తూ ఊరేగింపుగగా నిమజ్జనం చేశారు. అదేవిధంగా పూతలపట్టు, తలపులపల్లి, ఆకనంబట్టు, పూతలపట్టు వైయస్సార్ కాలనీ తదితర గ్రామాల్లో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ యూత్ గ్రామ పెద్దలు పిల్లలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు బజారులో ఉల్లి పాయల కౌంటర్ ప్రారంభం

తిరుపతి విద్య, ఆగష్టు 31 ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆదివారం రైతు బజారులో ఉల్లిపాయల కౌంటర్‌ను డీఏటీఎంవో సురేంద్ర, ఎస్టేట్ అధికారి ఎన్ అనిల్‌కుమార్, ఎస్‌హెచ్‌జీ గ్రూపులతో కలిసి ప్రారంభించారు. వినియోగదారులకు కిలో రూ.15లు లెక్కన అందజేశారు.

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం



చంద్రగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త: హైందవుల మొదటి పండుగ వినాయక చవితి ఉత్సవాలను ముగించుకుని ఆదివారం గణేష్ నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాడవాడలా వెలసిన మట్టి గణపతులు 5 రోజుల పాటు విశేష పూజలందుకున్నారు. సాయంత్రం వినాయకుడి ఆలయాల వద్ద, మండపాల వద్ద యువకులు ఉట్లు కొట్టి సంబరాలు జరుపుకున్నారు. సాయంత్రం నుండి బ్యాండుభాజాలు, బాణా సంఛాపేళుళ్ళ నడుమ మట్టి గణపతులు నిమజ్జనోత్సవానికి వరుస క్రమంలో బయలుదేరారు. రాత్రి బ్యాండుభాజాలు, భాణా సంఛాపేళుళ్ళ నడుమ ఏకదంతుడు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

## రూ.ఒక లక్ష పలికిన వినాయకుని లడ్డు

వడమాలపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త:



మండలంలోని ఎస్‌బీఆర్ పురంలో వినాయకుని పెద్ద లడ్డు వేలంలో గ్రామానికి చెందిన గాదిరాజు రవికుమార్ రాజు రూ.1,01,116 లక్షలుపాడి దక్కించుకున్నారు. గ్రామంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహాన్ని విశేషంగా అలంకరించి డప్పు వాయిద్యాలతో, టపా కాయలు పేల్చి ఊరేగించారు. భక్తులు నారికేల కర్పూర నీరాజనాలు సమర్పించారు.

## ప్రజలతో కలిసి మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు.

తిరుపతి రవాణా, ఆగస్టు 31 ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనస్సులోని భావాలను తెలియజేస్తూ కోట్ల మంది ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడే మన్ కి బాత్ కార్యక్రమాని దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభించింది. ఈ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి వాసులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, స్థానికులు మరియు బిజెపి నాయకులు విగ్రహాల కళ్యాణి కట్టమంచి చంద్రబాబు యాదవ్ విజయభాస్కర్‌రెడ్డి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, చంగ్రాయ ఆచారి, లోకనాథం యువరాజ్ వెంకటరత్నం, చెంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్ !



**సెప్టెంబర్ 7న శ్రీవారి ఆలయం మూత**

తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: సంపూర్ణచంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వతేదీ ఆదివారం 12గంటలు పాటు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మూసివేస్తున్నారు. 7వతేదీ సాయంత్రం 3.30గంటల నుండి 8వతేదీ వేకువజామున 3గంటల వరకు ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దుచేశారు. సెప్టెంబర్ 7వతేదీ రాత్రి 9.50గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 8వతేదీ వేకువజామున 1.31గంటల వరకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 3గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా జరుపుతారు. ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పున:ప్రారంభమవుతుంది.

## కూలే వరకు పట్టించుకోరా?



తొట్టంబేడు,ఆగస్టు 31 ప్రభాతవార్త: మండలంలోని కొత్త కండ్రిగ గ్రామంలో విద్యుత్ స్థంభం నేల కొరగటానికి సిద్దమైంది. ఈ సమస్యను పలుమార్లు విద్యుత్‌శాఖ దృష్టికి తెచ్చినా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. మండలంలోని గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు నెలకొరగటానికి సిద్దం కాగా అలాగే విద్యుత్ లైన్లు చేతులందుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అంతుపట్టని స్థితి చోటు చేసుకుంది. ఈ మండలంలో అత్యధిక భాగంగా వ్యవసాయం సాగుతుంది. అయితే విద్యుత్ లైన్‌లు, స్థంభాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. జ్ఞానమ్మకండ్రిగలోని రైతు శ్రీనివాసులురెడ్డి పొలాల్లో విద్యుత్ స్థంభం పక్కకు ఒరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే స్పందించాలని కోరుతున్నారు.

## చుక్కల నిడిగల్లులో వినాయక నిమజ్జనం

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 31 ప్రభాతవార్త :



మండలంలోని చుక్కల నిడిగల్లు గ్రామంలో ఐదు రోజుల పాటు గ్రామస్తుల సేవలందుకున్న వినాయకుడు ఆదివారం నిమజ్జనానికి బయలు దేరారు. ఐదు రోజుల పాటు యువకులు విశేష పూజలను నిర్వహించారు. ఆదివారం నిమజ్జనం కార్యక్రమాల్లో రూరల్ సిఐ డి.గోపి, టూటౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డిలు పాల్గొని యువతకు దిశ దెశ నిర్దేశం చేసారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోని ప్రతి గ్రామంలోనూ యువకులు ఆనందోత్సాహాలతో చవితి సంబరాలను జరుపుకున్నారన్నారు. పోలీసు సూచనలతో ప్రతి శిబిరం వద్ద కమిటిలుగా ఏర్పడి సహకరించటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో చుక్కల పవన్, కుమార్ ఖుషీ, నవీన్, భరత్, వినయ్, కార్తీక్, సిద్దు, సునీ, రేవంత్, హరీష్, చరణ్ ప్రేమ్, మనోజ్, పవన్‌లు పర్యవేక్షించారు.

## మన్‌కి బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు

శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి నిర్వహిస్తున్న మన్‌కిబాత్ కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని మాజీ జిల్లా అధ్యక్షులు బి.చంద్రప్ప అన్నారు. ప్రతి సారి ప్రధాని ఏం చెబుతారో అనే ఆసక్తి ప్రజల్లో ఉందన్నారు. ఆదివారం చంద్రప్ప తన నివాసంలో కార్యకర్తలతో కలసి ప్రధాని 'మన్‌కి బాత్' కార్యక్రమాలను వీక్షించారు. ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే ప్రధాని మన్‌కి బాత్‌ను 109 పోలింగ్ బూత్ అధ్యక్షురాలు ప్రియాంక, సభ్యులు పరంజ్యోతి, వార్డు సభ్యులతో కలసి వీక్షించారు. ఈ కార్యక్రమాలు ప్రసంగాలు ప్రేరణాత్మకంగా మారాయన్నారు. ఈ కార్యక్రమాల్లో చంద్రప్పతో పాటు బిజెపి నాయకురాలు కండ్రిగ ఉమ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద దేశం అన్నదానాలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:

పట్టణంలోని పలు ప్రాంతాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో మాజీ కౌన్సిలర్ మీడియా ప్రతినిధి నాగమల్లి దుర్గా ప్రసాద్ సారధ్యంలో పూజలు, సంబరాలు, అన్నదానాలు నిర్వహించారు. కొండమిట్ట ఎన్‌టీఆర్ నగర్ పరిసరాల్లో యువతచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఐదవ రోజు కావటంతో నిమజ్జనానికి ముందు సేవా కార్యక్రమాలను రూపకల్పన చేసి అమలు చేసారు. కొండమిట్టలో నిర్వహించిన కార్యక్రమాలను వినయ్‌కుమార్, సాయి కుమార్, జశ్వంత్‌ల పర్యవేక్షణలో అన్నదానాలు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా నిమజ్జనం





తొట్టంబేడు,ఆగస్టు 31 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలో జరుగుతున్న చవితి సంబరాల్లో ఐదురోజు ఆదివారం పలు ప్రాంతాల్లో నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఈ ఏడాది నిమజ్జనానికి సంబంధించి తెలుగుగంగ కాలువను ఎంపికచేసారు. గతంలో తంగేళ్ళపాళెం, కన్నలి ప్రాంతాలు ఎంపిక చేసారు. కానీ ఈ ఏడాది ముందుజాగ్రత్తగా పోలీసులు నిమజ్జనం పాయింట్ ఏర్పాటు చేసారు. వారం రోజులుగా సిఐలు నాగార్జున్‌రెడ్డి, తిమ్మయ్య, డి.గోపిలు వారి సిబ్బంది పర్యవేక్షించారు. నిమజ్జనంలో ఎలాంటి అవరోధాలు, ఆటంకాలు లేకుండా చక్కగా లైటింగ్ ఏ ర్పాటు చేసారు. అంతేకాక వారం రోజుల నుంచి వినాయక చవితి నిర్వాహకులకు చైతన్యం చేసారు. సాయంత్రం లోపల నిమజ్జనం చేయుటకు సహాకరించాలని సూచించారు. పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలోని సంతమైదానం, ఓటేరు కాలువలోని రెండు చోట్ల ముత్యాలమ్మగుడివీధిలోని చేపల బజారు వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేసారు. కాగా శ్రీకాళహస్తి లోని పిట్టలవారి సందులో ప్రతిష్టించిన వినాయకుని కూడా నిమజ్జనానికి తరలించారు.

# తిరుపతి డివిజన్

## బొజ్జ గణపయ్య అందరికీ తొలి వేలుపు



రేణిగుంట, ఆగస్టు 31 ప్రభాతవార్త: పార్వతీ నందనుడు బొజ్జ గణపయ్య అందరికీ తొలి వేలుపు అని బిజెపి యువ నాయకుడు వెంకటాద్రి యాదవ్ అన్నారు. రేణిగుంట మండలం తిమ్మనాయుడుగుంట గ్రామంలో గ్రామ యూత్ కమిటీ ఏర్పాటు తీసిన వినాయక మండపంలోని విఘ్నేశ్వర స్వామిని బిజెపి యువనేత వెంకటాద్రి యాదవ్ ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్ గ్రామ యూత్ పాల్గొన్నారు...

## పవనన్న పుట్టిన రోజు చిరు కానుక



తిరుపతి హెల్త్, ఆగస్టు 31 ప్రభాతవార్త : డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని సెప్టెంబరు 2న ఏపీ నగర నాయిబ్రాహ్మణ సోదరులకు రూ.700లు విలువ జేసే సేవింగ్ కిట్, కత్తెరలు, దువ్వెలు, ఇతరత్రా వస్తువులతో పాటు చీరలను అందజేయనున్నట్లు ఏపీ నాయిబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల పాటి బుజ్జిబాబు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల పాటి బుజ్జిబాబు మాట్లాడారు. నగరంలోని నాయిబ్రాహ్మణ సోదరులు గాంధీరోడ్డులోని నగర కార్యాలయంలో నాయిబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక స్వాములు నిమజ్జనం

పుత్తూరు రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాలు ఆదివారం సాయంత్రం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు చోట్ల మండపాలలో ఏర్పాటు చేసిన వినాయక స్వాములను ఉదయం ప్రత్యేకపూజలు, అలంకరణలు చేశారు. సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రత్యేక పుష్పాలతో అలంకరించి మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల్లో ఊరేగిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## డీఎస్ఆర్‌కు ఘన నివాళి



విజయపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త: విజయపురం మండలం మహారాజపురం గ్రామానికి చెందిన నగరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజమ్మ భర్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డి.సుబ్రహ్మణ్యం రాజు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చినబాబు ఆ గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి ఆర్.బాలసుబ్రహ్మణ్యం రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, కోసలనగరం సింగిల్‌విండో అధ్యక్షుడు బాబు యాదవ్, లోకేష్‌రాజు, చిన్నబ్బరాజు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక విగ్రహ నిమజ్జనం



విజయపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త: మండలంలోని పాతార్కాడు గ్రామంలో వినాయక విగ్రహం నిమజ్జనాన్ని ఆదివారం ఆ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా గ్రామంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని కోలాహలంగా వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్లి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

## శ్రీదేవి బాలాజీకి నాట్య కళాసరస్వతి అవార్డు

తిరుచానూరు,ఆగస్టు 31ప్రభాతవార్త:



నృత్యనాటక రంగంలో అందిస్తున్న సేవలకు నిదర్శనంగా తిరుపతికి చెందిన నృత్యసంగీత మాస్టర్ శ్రీదేవిబాలాజీ "నాట్యకళా సరస్వతి అవార్డు" అందుకున్నారు. ఆమె ఇప్పటివరకు ఎన్నో రకాలుగా పేద, అనాథలైన విద్యార్థినులను సంగీత నృత్యంతో తీర్చిదిద్దారు. సేవారంగంలో ఆమె సేవలను గుర్తించిన చెన్నై శృతిలయ విద్యాలయ వ్యవస్థాపకుడు డాక్టర్ పార్వతి బాలసుబ్రమణియన్ నుండి ఈ అవార్డును అందుకున్నారు. ఇదంతా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే ఇంతటి అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందని శ్రీదేవి తెలిపింది. ఇదీ తమ నృత్యసంగీత విద్యార్థినులకు, కళాకారులకు ఒక గొప్ప అనుభూతి అన్నారు .

## భగవంతుని నమ్మిచెడిపోయిన వారు లేరు : మేడసాని

తిరుపతి,ఆగస్టు 31ప్రభాతవార్త:



భగవంతుని నమ్మిచెడిపోయిన వారు లేరని, హరి అంటే చేసిన పాపాలు పటాపంచలైపోతాయని మేడసాని మోహన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి వేడుకలు మహతి ఆడిటోరియంలో జరిగాయి. హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ కార్యదర్శి రామగోపాల్, ఎఇఒ సిహచ్ సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

## వేడుకగా తిరుమలనంబి అవతారమహోత్సవం



తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: భక్తాగ్రేసరులలో తిరుమలనంబి ప్రసిద్ధిచెందారని హిందూ ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్ కొనియాడారు. ఆదివారం ఉదయం తిరుమలనంబి 1052 అవతార మహోత్స వాలు తిరుమలలో వేడుకగా జరిగాయి. 16మంది పండితులు తిరుమలనంబి జీవిత చరిత్రపై ఉపన్యసించారు.



స్థానిక రైల్వే కాలనీ వినాయక మండపం వద్ద నిమజ్జనం సందర్భంగా ఉట్టి కొడుతున్న స్థానికులు టిడిపి సీనియర్ నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి తొండమునాటి సుబ్రహ్మణ్యం

తిరుపతి రవాణా ప్రభాతవార్త

## రాష్ట్రస్థాయి టీచర్స్ లీగ్ నిర్వహించడం అభినందనీయం



గూడూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి 20 మండలాల కెప్టెన్లు, క్రీడాకారులు హాజరైయ్యారు. మొదటి మ్యాచ్ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలలో ప్రగతి సేవా సంస్థది ప్రత్యేక శైలి అని, కడుపేదలను గుర్తించి వారి అవసరాలను తీర్చడం మాత్రమే కాక వివిధ సందర్భాలలో వివిధ రంగాలలో ప్రాముఖ్యత కలిగిన వ్యక్తులను సన్మానించి ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కోఆర్డినేటర్ పిడి కరిముల్లా, తెలుగుదేశం నాయకులు పట్టాభి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మస్తాన్ నాయుడు ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బండి ధనుంజయ రెడ్డి, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బీకేఆర్ విద్యార్థులు ర్యాలీ



కోట,ఆగస్టు 31 ప్రభాతవార్త: కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టి విద్యార్థులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవం భాగంగా ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సైన్సు అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ చింతా రవీంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.క్రీడా పోటీలు, హ్యాకీ మాంత్రీకుడు మేజర్ ధ్యాన్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు జాతీయ క్రీడలను నిర్వహించాలని ఆదేశించడంతో ఈక్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని పిడి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. దేశానికి మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీకి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ,వి.విజయ కుమార్ రెడ్డి వివరించారు.క్రీడాలు విద్యార్థులకు జ్ఞాపక శక్తిని పెంపొందిస్తాయన్నారు.

## అక్రమ కేసులు పెడుతున్న టిడిపి : రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులపై అధికార పార్టీ వారు అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నట్లు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. అక్రమ మైనింగ్ కేసులో జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న బెయిల్‌పై వచ్చిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని, రాంకుమార్ రెడ్డి కలిశారు. వైసిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు దాడులు జరుగుతున్నాయని తెలిపారు.

## ఆరోగ్యం కోసం వ్యాయామం చేయాలి : కమాండెంట్



వెంకటగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త: ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాలని 9వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ కమాండెంట్ ఈఎస్ సాయి ప్రసాద్ సిబ్బందిని కోరారు. వెంకటగిరి మండలం వల్లివేడు గ్రామ సమీపంలో ఉన్న తొమ్మిదవ ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో సరదాగా సైకిల్ తొక్కే కార్యక్రమాన్ని బెటాలియన్ సిబ్బంది కుటుంబ సభ్యులు నిర్వహించారు.తొమ్మిదో బెటాలియన్ క్యాంపస్ నుండి ఏర్పేడు మార్గంలోని వాంపల్లి గ్రామం వరకు దాదాపు పది కిలోమీటర్లు సైక్లింగ్ చేశారు. బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమిలి ఎమ్మెల్యే కలిసిన జనసేన నేత



వెంకటగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త: భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుని వెంకటగిరి నియోజకవర్గ శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ తెల్లగ ట్రస్ట్ చైర్మన్ తోట కృష్ణయ్య కలిసి సన్మానించారు. కాపు బలిజ సంక్షేమ సంఘానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిసెట్టి మురళి,అట్ల కృష్ణారావు, మాలే హరిప్రసాద్, జలీల్ రాజేష్, పసుపులేటి ప్రసాద్,సాయి కృష్ణ, కలిశారువారందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

## గణేష్ నిమజ్జనానికి పోటెత్తిన భక్తులు



వాకాడు, ఆగస్టు 31 ప్రభాతవార్త: వాకాడు మండలం తూపిలి పాలెం బంగాళాఖాత సముద్రంలో ఆదివారం బొజ్జ గణపయ్య విగ్రహాలను భక్తులు సముద్రంలో నిమజ్జనాలు చేపట్టారు. తూపిలి పాలెం సముద్రం తీరం పరిసర ప్రాంతాలలో ట్రాక్టర్లు, లారీలు, మిగతా వాహనాలలో బొజ్జ గణపయ్య భారీ విగ్రహాలను తీసుకువచ్చి, భక్తులు సముద్రం వద్ద పండగలాగా కోలాహలంగా సందడి చేసారు. బంగాళాఖాతం సముద్రంలో బొజ్జ గణపయ్య విగ్రహాల నిమజ్జనాల అనంతరం సముద్రంలో భక్తులు సందడే సందడి చేసారు. 1000 విగ్రహాలు నిమజ్జనాలు తూపిలి పాలెం బంగాళాఖాతం సముద్రంలో గత నాలుగు రోజుల నుండి 1000 బొజ్జ గణపయ్య విగ్రహాలు నిమజ్జనాలు జరిగాయని ఎస్సై నాగబాబు తెలిపారు. ఆదివారం సముద్రం వద్ద భక్తులు కిటకిటలాడారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు : సబ్ కలెక్టర్



వాకాడు, ఆగస్టు 31 ప్రభాతవార్త: బొజ్జ గణపయ్య విగ్రహాలను నిమజ్జనాలకు వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా సంబంధించిన అధికారులకు సూచించారు. ఆదివారం వాకాడు మండలం తూపిలిపాలెంలో ఏర్పాట్లను గూడూరు సబ్ కలెక్టర్ పరిశీలించారు.ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఆయన వెంట తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, ఎక్సైజ్ ఎస్సై రషీద్ భాష, మెరైన్, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆవులు సుబ్బయ్య సేవలు వేల కట్టలేం



కోట,ఆగస్టు 31 ప్రభాతవార్త: విశ్రాంతి ఉపాధ్యాయలు ఆవుల సుబ్బయ్య సేవలు వేలకట్టలేమని ఎల్లపుడు ఆయన ప్రజలుకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలను చేస్తూ ఉండటం అభినందనీయమని కోటలోని ప్రగతి విద్యాసంస్థల చైర్మెన్ పసుపులేటి కిషోర్ అన్నారు. ఆదివారం కోటమ్మ ఆలయంలో ఆవుల సబుబ్బయ్య, దంపతులు కోటమ్మ వారి సౌజన్యంతో పదివేల వేలు రూపాయాలు విలువ చేసి గోడుగులను పాదరక్షాలను షిరిడి సాయి సేవా సమితి అధ్యక్షులు, అల్లంరమణయ్య,కిషోర్ చేతుల మీదగా పేదలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీషిరిడి సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య,బాబురావు, పెళ్లారు కోటీశ్వరరెడ్డి, దీవి అనంతశర్మ, హేమంత శర్మ, సాయిబాబ నందకుమూర్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

నాయుడుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త: నాయుడుపేట మండలంలోని పండ్లూరు సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. నాయుడుపేటకు చెందిన అశోక్,రవికుమార్‌లు మోటార్‌సైకిల్‌పై నాయుడుపేట నుండి గూడూరుకు వెళుతుండగా మార్గమధ్యలో పండ్లూరు సమీపంలోనికి వచ్చేసరికి ముందుగా వెళుతున్న లారీని క్రాస్ చేయబోయి ప్రమదవశాత్తు మోటార్‌సైకిల్ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న అశోక్,రవికుమార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను 108సహాయంతో చికిత్సనిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పేట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిఏపిఎస్ అధ్యక్షుడుగా కెవి నాయుడు నియామకం



పెళ్లకూరు ఆగస్టు 31 ప్రభాతవార్త :మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన కొచ్చర్ల వెంకట రమణయ్య నాయుడు (కె.వి నాయుడు)ను చిల్లకూరు పిఏ పిఎస్ నూతన అధ్యక్షులుగా నియమించడం జరిగింది. దీనిపై కే.వి నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కష్టపడి పని చేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి గౌరవిస్తుందని నాకు లభించిన ఈ గొప్ప అవకాశంతో పార్టీ పట్ల మరింత అంకిత భావంతో పనిచేసి పార్టీ రుణం తీర్చుకుంటానన్నాడు. నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గూడూరు డివిజన్

## గెంజి సుకుమార్‌కు పిహెచ్‌డి ప్రదానం



కోట, ఆగస్టు 31 ప్రభాతవార్త: మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన సుకుమార్ హైదరాబాద్‌లోని ఆదికవి నన్నయ యూనివర్శిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రి నుంచి పిహెచ్‌డి పూర్తి చేశారు.ఆ మేరకు వైస్ ఛాన్సులర్ ప్రసన్నశ్రీ పిహెచ్‌డి సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా గెంజి సుకుమార్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ న్యూ సింథటిక్ మెథడాలసీస్ ఫర్ బెంజిమిదజా- ఇసోక్వినోలిన్ అండ్ అజప్లవానోన్స్ అండ్ కంఫోర్ బేస్డ్ ఎమినో ఆసిడ్ అస్ న్యూ టర్న్ ఇందూసింగ్ టెంప్లేట్ అనే అంశంపై పరిశోధన చేశారని చెప్పారు. తనకు గైడ్‌గా సిఎస్ఐఆర్-ఐఐసిటి మాజీ డైరెక్టర్ డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్, ఎక్స్‌టర్నల్ గైడ్‌గా ఆచార్య బి.జగన్మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో పరిశోధన పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈయన కోట జడ్పి హైస్కూల్‌లో, విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో చదువుకున్నారు.

## పవన్ అభిమానులచే రక్తదాన శిబిరం



సూళ్లూరుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానికంగా జనసేన పార్టీ నాయకులు ఆవుల రమణ, షేక్ మాబాషా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. నోవా బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో జనసేన సైనికులు, మెగా అభిమానులు స్వచ్ఛంధంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఆకుతోట రమేష్, పచ్చా మాధవనాయుడు, పి.ఆదినారాయణరెడ్డి, జనసేన పార్టీకి చెందిన హరిబాబు, కోటి, దాసు, రాము, సూర్య, తేజ, కిరణ్ పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

## చాగాణం ట్రస్టును పరిశీలించిన డిఎస్పి



పెళ్లకూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త: మండలంలో స్థానికంగా ఉన్న చాగణం లలితమ్మ భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శించడానికి సోమవారం నాడు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ట్రస్ట్ కు విచ్చేస్తున్న సందర్భంగా భద్రత ఏర్పాట్లు పై పరిశీలించడం కోసం ఆదివారం నాడు నాయుడుపేట డి.ఎస్.పి చెంచుబాబు సీఐ సంగ మేశ్వరరావు మరియు పెళ్లకూరు ఎస్సై నాగరాజుతో కలిసి ట్రస్ట్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై ట్రస్ట్ సీఈవో రామాంజనేయులు మరియు ఏవో కృష్ణ లతో సమీక్షించారు

## నేడే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాక

పెళ్లకూరు ఆగస్టు 31 ప్రభాతవార్త: మండలంలోని స్థానికంగా పెళ్ళకూరు గ్రామంలో ఉన్న "చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ "ను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి సేవా కార్యక్రమాలను మరియు నిరుద్యోగ యువతకి ఇస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమాలను గురించి తెలుసుకోవడానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈరోజు ఉదయం 10 గంటలకు పెళ్లకూరుకు వస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌లో లలితమ్మ విద్యా వికాస ఉపకార వేతనాల పంపిణీ మరియు డి ఆడిక్షన్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంతో పాటు లలితమ్మ జిమ్ మరియు పార్క్ ప్రారంభోత్సవం జరుగుతాయని తెలిపారు

## నత్త నడకన ఉపాధి హామీ పనులు



పాలసముద్రం, ఆగస్టు 31 ప్రభాతవార్త: పాలసముద్రం మండలం లో గత కొంతకాలంగా ఉపాధి హామీ పనులు నత్తనడ కన సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం పేదవారి కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా వారి సొంత గ్రామంలోనే వంద రోజులు పని చేసే వెసులుబాటును ప్రజలకు కల్పించింది . ప్రస్తుతం ఈ పథకం నీరు కారుతున్నది వివరాల్లోకి వెళ్ళగా గత కొంతకాలంగా ఉపాధి హామీ కూలీలకు నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో ఉపాధి హామీ పనిపై కూలీలు మక్కువ చూపడం లేదు. మండలంలో 13 పంచాయతీలు ఉండగా ప్రస్తుతం కొన్నిచోట్ల మాత్రమే నామమాత్రంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి మిగిలిన చోట జరగడం లేదు. దీనికి గల కారణం బిల్లులు రాలేదని కూలీలు రాకపోవడమా లేక ఆ గ్రామ పంచాయతీలో పనులు లేక లేకపోవడమా తెలియాల్సి ఉంది.

## నర్సింగ్ వృత్తి సేవాభావంతో చేపట్టాలి

**- బిసిఎన్ గ్రూప్స్ చైర్మన్ బిసి నాగరాజ్ - ఘనంగా కుప్పం నర్సింగ్ కాలేజ్‌లో స్నాతకోత్సవం**



కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త: నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులు నర్సింగ్ వృత్తిని సేవాభావంతో చేపట్టాలని బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. కుప్పం నర్సింగ్ కళాశాలలో స్నాతకోత్సవ కార్యక్రమాన్ని కాలేజ్ ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా బిసి నాగరాజ్ మాట్లాడుతూ కళశాల విద్యార్థులు వ ందశాతం ఉత్తీర్ణత సాధించి డిగ్రీ పట్టాలు పొందడమే కాక పదకొండు మంది డిస్టింక్షన్లు సాధించడం గర్వకారణమన్నారు. వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్, బెంగళూరు విజయనగర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ వసంత సింగరాయన్ మాట్లాడుతూ విద్యార్థినులు ఉత్తమ సేవకు ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సాగర్‌రాజ్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వివేకానందనగర్‌లో ఘనంగా చవితి వేడుకలు



తిరుపతి హెల్త్, ఆగస్టు 31 ప్రభాతవార్త : తిరుపతి టౌన్ బ్యాంకు డైరెక్టర్ వెంకటేష్ రాయల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఐదవ రోజు వినాయక చవితి వేడుకలు, ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమం జరిగింది. వెంకటేష్ రాయల్ మాట్లాడుతూ చిన్నా పెద్దా తేడా లేకుండా తెలుగు సాంప్రదాయంలో తొలి వినాయక చవితి పండుగలను కొర్లగుంట వివేకానంద వీధిలో కొర్లగుంట వివేకానంద వీధుల్లోని కుటుంబాలు ఒకటై చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ యూత్, కొర్లగుంట వివేకానంద వీధి యువత సాయి, సతీష్, విజయ్, ఢిల్లీ, అభి, యోగిరాయల్, వెంకీ, యోగిరెడ్డి, శ్యాము, హర్ష, బద్రి,అయ్యప్ప, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఆకట్టుకున్న ప్రత్యేక అలంకరణలు







కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన చిన్న శేషవాహనసేవ, బంగారు పెద్ద శేషవాహనసేవ సందర్భంగా ఉభయదారులచే ఆలయంలో చేపట్టిన ప్రత్యేకాలంకరణ ఎంతో ఆకట్టుకుంది. ఈమేరకు ప్రధాన ఆలయంలోని, అంత్రాలయం, అర్ధమండపం, అన్వేటిమండపం, అలంకారమండపం, సుపథ మండపంలతో పాటు ప్రధాన ఆలయాన్ని వివిధరకాల పుష్పాలు, అరటిచెట్లు, మామిడితోరణాలతో ప్రత్యేకంగా అలంకరి ంచారు. అలాగే ఆలయంలోని బంగారు ద్వజస్థంభాన్ని స్వదేశీ, విదేశీజాతి పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించారు. అలాగే కాణిపాకం ఆలయ పరిసరాలన్ని భక్తజన సందోహంతో నిండిపోయింది.

## రంజింప జేసిన ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు





కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన శేషవాహనసేవల సందర ్భంగా ఏర్పాటు చేసిన వైవిద్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలతో కాణిపాకం హోరెత్తింది. ఆదివారం ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేషవాహనసేవలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈమేరకు ఉదయం జరిగిన చిన్న శేషవాహనసేవ, అష్టోత్తర శతకలశాల ఊరేగింపు సందర్భంగా ఉభయదారులు రాష్ట్రంలోనే పేరొందిన ప్రఖ్యాత కళాకారులచే పలు రకాల వైవిధ్యభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈమేరకు ధార్మికోపాన్యాసము, హరికథలు, భక్తిగీతాలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటక ప్రదర్శనలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఎంతో అలరించాయి.







## మీడియా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**- ఏపీఎంఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఢిల్లీబాబురెడ్డి**



తిరుపతి హెల్త్, ఆగస్టు 31 ప్రభాతవార్త : మీడియా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీబాబురెడ్డి తెలియజేశారు. ఏపీ ఎంఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ సమావేశం లో ఆదివారం మామండూరు ఫారెస్టు గెస్ట్ హౌస్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదట జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంతో పాటు సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరి కృషి అవసరం అన్నారు. ఏపీఎంఎఫ్ రాష్ట్ర, జిల్లా కో-ఆర్డినేటర్ కల్లుపల్లి సురేంధర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు శివమూర్తి, కార్యదర్శి తిరుపాల్, ట్రెజరర్ సోమశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జయశంకర్, పరంధామరెడ్డి, మనోహర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి మునిచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు చంద్రకళారెడ్డి, కల్యాణ్, మోహన్, జయచంద్ర, సాయికుమార్, బాలసుబ్రమణ్యం, జర్నలిస్టు సోదరులు, సభ్యులు పెద్ద పాల్గొన్నారు.

## నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న డాలర్



రామచంద్రాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త : రామచంద్రాపురం మండలం ఎగువ రామాపురంలో జరిగిన వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో తుడా ఛైర్మన్, టీటీడీ బోర్డు మెంబరు డాలర్స్ దివాకర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యూత్ డాలర్‌ను ఘనంగా సత్కరించారు. అలాగే లోకమాతాపురంలో జరిగిన చవితి నవరాత్రి వేడుకల్లో డాలర్ దివాకర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించడంతో స్థానిక యూత్ ఆయన సత్కరించి అభినందించారు.

## మణిని సత్కరించిన ఉద్యోగులు,నాయకులు



శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఉద్యోగ జీవితం ప్రారంభించి దీర్ఘకాలం శ్రీకాళహస్తి ప్రజలకు సేవలందించి పుత్తూరు మున్సిపల్‌మేనేజర్‌గా ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులతో పాటు పట్టణానికి చెందిన నాయకులు హాజరై సత్కరించారు. ఆయన సేవలను గుర్తిస్తూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని భువన విజయంలో సత్కార కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పార్టీలతో ప్రమేయం లేకుండా సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో సత్కరించారు. అలాగే సూళురుపేట మున్సిపాలిటికి చెందిన పిఎంవి నారాయణరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విక్టర్ లీలా కృష్ణ ప్రసాద్,జయచంద్రయ్య, కోన మధు, దామోదరం, జనార్ధన్, పార్థసారధిలు, చిలకా రంగయ్యలు హాజరై సత్కరించారు. ఆయనకు శ్రీకాళహస్తీశ్వరుని తీర్ధ ప్రసాదాలు అందించారు. దుశ్శాలువతో సత్కరించారు.ఆయనతో పాటు శ్రీవారి సురేష్,మొగరాల గణేష్,బాలిశెట్టి విజయ్‌శేఖర్, పూడి రవికుమార్‌లు పాల్గొన్నారు.



వినాయక విగ్రహ నిమజ్జనం చేస్తున్న అలిపిరి సిఐ రామకిషోర్, స్టేషన్ రైటర్ మరుగారెడ్డి. ప్రభాతవార్త, తిరుపతి

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE CHITTOOR
O.E.P. No. 29 of 2019
O.S.No.357 of 2017 (Prl. S C J Court, Nelore)
Between:
Baddepudi Venkateswarulu (died) and others ...Decree Holder
And:
Y. Eswar babu...Judgment debtor
NOTICE TO JUDGMENT DEBTOR
Y. Eswar babu S/o Markonda Naidu, Sri Lakshmi Venkateswara Glass and play Woods, D.No.18-385, Palamaner Road, Chittoor Town and District
Sir, Please take notice that the above case is posted to 22.09.2025, for your notice and appearance at 10.30 am, before the above said court.You may appear either in person or through an advocate and file your objections if any, failing which the matter will be decided ex-parte.
Sd/- S. VIJAYA BHASKAR RAO B.Com. LLB.
Advocate for Decree Holder
Place: Chittoor Date: 30.08.2025